

నట శిక్షణ



# 4 అభినయములు

## (నాట్యశాస్త్రం)

"ప్రయోగాత్మక నాటక చక్రవర్తి"



## Er. కొత్తపల్లి బంగార రాజు

( రారాజు )

(శ్రీడా॥ ధారా రామనాథశాస్త్రి ముందుమాటలతో...)



75


నటాలి

(Experimental Theatre Centre)

ప్రచురణలు

# 4 అభినయములు
## (నాట్యశాస్త్రం)

Er. కొత్తపల్లి బంగార రాజు (రారాజు)

---

ముద్రణా కాలం - 0 / 201

రచనా కాలం - 24 డిసెంబరు 2013

- గాజువాక ఇల్లు క్రింది అంతస్తు గృహప్రవేశము ది.24-12-1982

ప్రతులు - కోరిక మీద కావలసి నన్ని-

వెల - **60** రూ.లు

హక్కులు - సర్వ హక్కులు రచయితవి.

మనవి -" నాటక సమాచారం పంపండి! నాటక గ్రంథ రచనకు సహకరించండి! "

-" నాటక గ్రంథాలు కొని, చదవండి! నాటకరంగ ప్రగతికి సహకరించండి! "

-" నాటక రంగానికి ప్రచారం తక్కువని మర్చిపోకుండా సహకరించండి! "

-"మీ అమూల్యమైన సూచనలు,సలహాలు వ్రాసి, నటాలికి సహకరించండి!"

ప్రతులకు - రచయిత / కన్వీనర్ / డైరెక్టర్ ( 'నటాలి' )& పోష్టల్ ట్యూషన్

**MIG - II A 287 (VUDA Colony), Vinayak Nagar ,**
**PEDA GANTYADA (PO), Visakhapatnam-530 044**
**Res. Ph. (0891) 2516758.Cell No. 934 72 688 60**

చేత - నటాలి

**(Experimental Theatre Centre)**



నట శిక్షణ

75

# 4 అభినయములు

## (నాట్యశాస్త్రం)

Er. కొత్తపల్లి బంగార రాజు (రారాజు)

విషయసూచిక


అభినందన - డా॥ ధారా రామనాథశాస్త్రి

కొండని అద్దంలో పట్టిన నాట్యశాస్త్రం! - Er. కొత్తపల్లి బంగార రాజు


చతుర్విధాభినయములు


ధర్మి - వృత్తి - ప్రవృత్తి - 9

1) ఆహార్యాభినయం - 25

2) ఆంగికాభినయం - 33

3) వాచికాభినయం - 52

4) సాత్వికాభినయం - 64

---

# ధర్మి - వృత్తి - ప్రవృత్తి

---

---

## ధర్మి

---

'**ధర్మి**' అంటే అభినయ విధానము.

'**ధర్మి**' <u>రెండు రకములు</u> - 1) **లోకధర్మి** (REALISM), 2) **నాట్యధర్మి** (CONVENTIONAL).

1) **లోకధర్మి** - లోకంలో ఉండే సామాన్య ధర్మము (ప్రవర్తనము).

2) **నాట్యధర్మి** - నాటకములో పాటించవలసిన ధర్మము (ప్రవర్తనము).

ధర్మి, ధర్మం - ఇవి పర్యాయపదాలు.

---

ఉదాహరణలు:

| | 1) <u>లోకధర్మి</u> | 2) <u>నాట్యధర్మి</u> |
|---|---|---|
| <u>వాచికాభినయంలో</u>- | సంభాషణలు | పాటలు, జనాంతికములు మొ॥వి. |
| <u>సాత్త్వికాభినయంలో</u>- | కన్నీరు | కన్నీరు వస్తున్నట్లుగా నటించటం |
| <u>ఆహార్యాభినయంలో</u>- | భూషణములు ధరించుట | గుఱ్ఱమెక్కుట మొ॥వి. నిరూపించటం |

---

సుఖము - దుఃఖము కలసిన లోకములోని స్వభావమే నటనలతో చేర్చి ప్రదర్శించ బడినప్పుడు అది '**<u>నాట్యం</u>**' (నాటకము) అవుతుంది. అంటే నాట్యం- సుఖ, దుఃఖములకు సంబంధించినంత వరకు <u>లోకానికి దగ్గరగా ఉంటుంది</u>, నటనలకు సంబంధించినంత వరకు <u>లోకం కంటె వేరుగా</u> ఉంటుంది!

ఈ విధంగా లోకానికి దగ్గరైన అంశాలకు సంబంధించిన ధర్మం '**లోకధర్మి**' (REALISTIC) అంటారు. లోకంలో విచారాన్ని విచారంగానే అనుభవిస్తాము. కాని దానినే నాట్యంలో చూచినప్పుడు వేరే అనుభూతిని పొందుతున్నాము.

నాట్యం (నాటకము) అనేక లోకాలలో, అనేక ప్రదేశాలలో, అనేక భవనములు మొదలైన వాటిలో కథ (STORY) జరిగినప్పటికి అది అంతా చిన్న రంగస్థల (STAGE) మందు తెరల మధ్య చూపబడుతుంది; ఇలాంటివే అనేకమైనవి. ఇటువంటి అంశములన్నీ నాట్యము (నాటకము) ను లోకం నుంచి వేరుచేస్తున్నవి. ఇట్లా నాట్యము (నాటకము) ను లోకం నుంచి వేరుచేసే అంశాల ధర్మం - '**నాట్యధర్మి**' (NON-REALISTIC) అంటారు.





1) "THE KING STAG"　　2) కేరళ వారి 'కథకళి' నృత్యకళాకారులతో రారాజు

---

# ప్రవృత్తి

---

వివిధ దేశాలు, రాష్ట్రాలు, ప్రాంతాలలో వేషభూషలు, ఆచారవ్యవహారములు, భాషల ప్రత్యేకతను '**ప్రవృత్తి**' అంటారు. '**ప్రవృత్తి**' నాలుగు విధాలు అని భరతముని పేర్కొన్నాడు.

ఆయాదేశములందలి వేష - భాష - ఆచార - వార్తలయందలి వైచిత్రిని లేదా ప్రత్యేకతను '**ప్రవృత్తి**' అంటారు. ఆచారం అంటే లోక - శాస్త్ర వ్యవహారం; వార్త అంటే కృషి - పాశుపాల్యాదులు.

లోకంలో అనేకదేశాలు, వివిధవేషాలు, ఎన్నోభాషలు, పెక్కు ఆచారములుఉన్నాయి. వాటిలో చాలా తేడా వుంటుంది. వీటిని క్లుప్తంగా వివరిచడం జరిగింది. ఈ ఆలోచనతోనే వృత్తులు నాలుగు విధాలుగా చెప్పబడినవి. మరి ఆ వృత్తుల మీద ఆధారపడిఉన్న ప్రవృత్తులకు కూడా నాలుగుగానే చెప్పినాడు భరతముని.

1) దాక్షిణాత్య ప్రవృత్తి

2) అవంతీ ప్రవృత్తి,

3) ఓఢ్రమాగధీ ప్రవృత్తి,

4) పాంచాలమధ్యమ ప్రవృత్తి.

భారత దేశంలో నాలుగు దిక్కులను అనుసరించి దక్షిణదేశం, పశ్చిమదేశం, పూర్వదేశం, ఉత్తర దేశం అని అనుకోవచ్చును. ఈ విభజనను ప్రకారము క్రమంగా దాక్షిణాత్య, అవంతి, ఓఢ్రమాగధి, పాంచాల మధ్యమ ప్రవృత్తులు చెప్పబడినవి. ఒక్కొక్క విభాగంలో అనేకరాష్ట్రాలు లేదా ప్రదేశాలు ఉన్నాయి. వీనిని వివరించి, ఆ విభాగంలో ఉన్న వారందరూ ప్రాయికంగా ఆ ప్రవృత్తినే అనుసరించి ఉంటారని భావించి భరతముని వివరించాడు.

కావున, ప్రయోగమునందు ప్రయోక్తకు ప్రకృతి పరిజ్ఞానం బాగా ఆవసరం; ఆ పరిజ్ఞానం లేకపోతే నాట్యం రక్తికట్టదు; చేసిన శ్రమ వృథా అవుతుంది.

పురుష స్వభావం ఆశ్రయించి స్త్రీలు ప్రదర్శించే ప్రయోగములందు వారు తరచుగా దేవ, పార్థివ, సేనాపతి, ముఖ్య పురుషుల భూమికలను ధరిస్తూ ఉంటారు. నృత్యమునందు నర్తకులకు నాట్యాచారుడు ఎక్కువ శ్రద్ధ వహించి వారిని తీర్చిదిద్దవలసి ఉంటుంది.

---

*(**<u>సూచన</u>** : ఈ విషయం మీద ఇంకా తెలుసుకోవలనుకొనేవారి కోసం, రారాజు రచించిన **"మేకప్ (MAKEUP)"** మరియు **"నట శిక్షణాలయం"** పుస్తకములు, 'నటాలి' ప్రచురణలో ఉన్నవి.)*

---

## 2) ఆంగికాభినయం

## (The gestures of minor limbs and hands)

---

---

వేష విన్యాసం తరువాత ప్రేక్షకులను ఆకర్షించేది అవయవ విన్యాసం. చలనము లేని దానిపైన కన్నా చలనము (MOVEMENT) ఉన్న దానిపైననే ప్రేక్షకుల దృష్టిని ఆకర్షిస్తుంది.

శరీరములోని అవయముల కదలికలతో భావాలను వ్యక్తంచేయటం లేదా భావానుగుణంగా అవయువములను విన్యసించటం '**ఆంగికాభినయం**' అవుతుంది. మానవశరీరమందలి అవయవములన్నీ <u>మూడు</u> వర్గాలుగా విభజించబడినవి. అవి :

**(1) అంగములు** : 1. తల (శిరస్సు)(HEAD), 2. చేతులు (హస్తములు)(HANDS), 3. నడుము (కటి)(THE WAIST), 4. రొమ్ము (ఉరము)(THE BREAST), 5. ప్రక్కలు (పార్శ్వములు)(THE SIDES), 6. పాదములు (THE FEET).

**(2) ఉపాంగములు** : 1. నేత్రాలు (దృష్టులు), 2. కనుబొమలు, 3. ముక్కు (నాసిక), 4. క్రింది పెదవి (అధరం), 5. చెక్కిళ్లు (కపోలములు), 6.గడ్డము (చిబుకం).

**(3) ప్రత్యంగములు** : ప్రత్యేకముగా పేరు పెట్టకపోయినా భరతముని ఈవిధంగా వివరించినాడు - 1. కంటి నల్లగ్రుడ్డులు (తారకలు), 2. దర్శన ప్రకారములు, 3. పుటలు (కను రెప్పలు), 4. ముఖము / నోరు (ఆస్యం), 5. ముఖరాగాలు, 6. కడుపు (జఠరం) (THE BELLY), 7. తొడలు (ఊరువులు) (THE THIGHS), 8. పిక్కలు (జంఘులు) (THE SHANK), 9. కంఠము (గ్రీవం).

---

---

# 3) వాచికాభినయం

## (VERBAL REPRESENTATION)

---

---

"వాక్కు నాట్యము (నాటకము) నకు 'తనువు'; కావున దానిని గూర్చి అధికంగా శ్రద్ధవహించాలి. ఆంగిక, ఆహార్య, సాత్త్వికాభినయాలు మూడూ వాక్యార్థమునే అభివ్యక్తం చేస్తాయి. సమస్త శాస్త్రాలు వాక్స్వరూపాలేకాక <u>వాఙ్నిష్ఠములు</u> కూడ. కావున వాక్కునకు అతీతమైనది వేరొకటిలేదు. వాక్కే సమస్తమునకు కారణం" అని భరతముని పేర్కొన్నాడు.

సకల ప్రయోగానికి <u>భిత్తి</u>వంటిది. ఆతోద్య, గీత, అభినయాలకు ఆశ్రయమైనది, స్వయంగా అభినయరూపమైనది కావటం చేతనే 'వాక్కు' నాట్యము (నాటకము) నకు 'తనువు'గా పేర్కొనబడింది. 'ఇతివృత్తం నాట్యమునకు తనువు' అని కూడా భరతముని పేర్కొన్నాడు.

ఇతివృత్తమంతా వాక్కు యొక్క స్వరూపమేకావున, ఈ రెండు ఉద్దేశములకు తేడా లేదు.

నాట్యము అనగానే రూపక రచనా - ప్రదర్శనములు రెండూ ఉన్నవి కావున, వాచికాభినయంలో కవిని దృష్టియందుంచుకొని రచనావిధానం, ప్రయోక్తను దృష్టియందుంచుకొని పాఠ్యవిధానం వివరించబడినవి. దిగువన వివరించబడిన ప్రధానాంశములు - 1. భాషాభేదాలు, 2. వ్యాకరణం, 3. ఛందస్సు, 4. లక్షణములు, 5. అలంకారములు, 6. గుణములు, 7. దోషములు, 8. సంబుద్ధివిధానం, 9. నామవిధానం, 10. కాకుస్వరవ్యంజనం, 11. విరామం.

ఈ అంశముల స్వరూప- స్వభావముల జ్ఞానం రూపక రచనకు పూనుకొన్న కవికి, దాని దర్శనమునకు పూనుకొన్న ప్రయోక్తకు కూడా అత్యవసరం. అంటే రూపక రచనలో కవి ఈ అంశాలను సమతుల్యం చేయాలి. ఇంక ప్రయోక్తలు, కవి హృదయం గుర్తించి, దాని ప్రదర్శనకు పూనుకోవాలి.

**1. భాషాభేదాలు** : రూపకములందు ఉపయోగపడే భాష <u>నాలుగు</u> విధాలు -

**1. అతిభాష** : వైదిక శబ్దము ఎక్కువగా ఉన్నది. ఇది దేవతలకు ఉపయోగపడుతుంది.

**2. ఆర్యభాష** : పూర్ణ సంస్కారోపేత మయినప్పటికీ వైదిక శబ్దబాహుళ్యం కలది.ఇది రాజులకు ఉపయోగపడుతుంది.

**3. యోన్యంతరీభాష** : నాట్యధర్మిని అనుసరించి ప్రయుక్తమయ్యే పశుపక్ష్యాదుల భాష.

**4. జాతిభాష** : <u>రెండు</u> విధాలు-

1) లౌకిక సంస్కృతం (కాళిదాసు మున్నగువారి రూపకాలలోని భాష).

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/4+Abhinayamulu+Natya+Sastram**

* * *